## కిస్మీ స్టోరీస్-14

# పూల వంతెన

అక్కపెద్ది వెంకటేశ్వరశర్మ

**పాతికేళ్ల జీవితంలో ఎన్ని సినిమాలు చూసినా సత్యవతితో అంతటి భావ సంచలనం కలగలేదు. లేటెస్ట్‌గా 'ఆస్థా' సినిమాని చూసినపుడు తప్ప!**

ఆ సినిమాలో రేఖ పాత్ర ప్రవర్తించిన తీరుకీ ప్రస్తుతం తనున్న పరిస్థితికీ పెద్ద తేడా ఏమీ కన్పించటం లేదు సత్యవతికి.

కేవలం తేడా లేకపోవటమే కాదు... అతి త్వరలోనే తనూ రేఖలానే భర్త కళ్లు గప్పి మరో మగాడితో...

అసలు పెళ్లయిన ఏడేళ్ళ తర్వాత తనలో యిలాంటి తుంటరి ఆలోచనలు చోటు చేసుకోవడానికి కారణం రాజేంద్ర...

అతడే గనక ఖాళీ అయిన పక్క పోర్షన్‌లోకి దిగకపోయి ఉంటే తనలో యింత అందోళనా ఉండేదికాదు. మనసులో యింత సంఘర్షణా చెలరేగేది కాదు.

ఎప్పుడో ఎనిమిదేళ్ళ క్రితం ఇంటర్ ఫైనల్లో ఉండగా తనూ రాజేంద్రా ప్రేమించుకున్నారు. కలిసి సినిమాలకి షికార్లకీ తిరిగారు. తీరా పెళ్ళి మాటెత్తేసరికి తమాషాగా తనే కాదనాల్సిన పరిస్థితులు ఎదురైనయ్!

కులాలు వేర్వేరనే సాకుతో అన్ని ప్రేమకథల ముగింపుల్లానే తన వాళ్లూ తన నోరు కట్టేశారు. మరో పెళ్లి నిశ్చయం చేశారు.

చాటుమాటు ముద్దుల్లో తీయదనాలూ, కౌగిలింతల్లో చిలిపిదనాలూ, సినిమా హాల్లో చీకటి మాటున సరాగాలూ... అంతేతప్ప అంతకు మించి 'లవ్ ఎఫెయిర్'లో రాజేంద్ర ఎడ్వాన్స్ అవకపోవటంతో తను 'పవిత్రం'గానే ప్రేమని మరిచిపోయి లక్ష్మీపతి భార్యగా తాళి కట్టించుకుంది.

పెళ్లయిన తొలి రోజుల్లో తన భర్త చేతుల్లో మెత్తగా నలిగిపోతున్నప్పుడు మాత్రం రాజేంద్ర చేసిన చిలిపిపనులు గుర్తొచ్చేవి. తను కాదనగానే ఆ రోజు రాజుగారితోటలో విడిచి పెట్టలేక విడిచిపెట్టిన అతగాడి రూపం ఆమెకి చాలా రోజులపాటు గుర్తుంది కూడా!

అయితే హైదరాబాద్‌లో కాపురం పెట్టిన రాజేంద్రని చాలా 'కన్వీనియంట్'గా మర్చిపోయిందామె. కేవలం అతడినే కాదు... అనాటి చిలిపి అల్లరిపనులని కూడా!

కొత్త మోజులో తెలియలేదుకానీ రోజులు నెలలుగా మారుతున్న కొద్దీ తనకి లక్ష్మీపతి సరైన జోడీకాదనే భావన ఆమె మనసులో ముల్లులా గుచ్చేది. తక్కువ కట్నానికి ఒప్పుకున్నందుకు పెళ్లిలో అతగాడి 'మంచితనం'గా భావించిన ఆలోచనే యిప్పుడు అతగాడు అంతకన్నా 'విలువ చేయడు' అనే తేలిక భావాన్ని కల్గిస్తోంది.

అలాంటి ఫీలింగ్స్ భార్యలో చోటు చేసుకోవడానికి కారణం లక్ష్మీపతే!

ఓ సినిమా డిస్ట్రిబ్యూషన్ కంపెనీలో ఎకౌంటెంట్‌గా పనిచేసే వాడతను. పెళ్లయిన కొత్తల్లో రిలీజైన ప్రతి సినిమాకీ భర్త 'ఫ్రీపాసులు' తేవడం... దర్జాగా అన్ని సినిమాలూ చూడటం బాగానే ఉన్న భర్త ఉద్యోగానికే ఓ టైమూ పాడూ లేకపోవడం చిరాకేసేదామెకి.

పేరుకి ఎకౌంటెంట్ ఉద్యోగమే అయినా నెలలో కనీసం పదిరోజులైనా వేరే ఊళ్లలో 'కలెక్షన్స్' రిపోర్టులకోసం తిరుగుతూ ఉండేవాడు. ఫలానా సినిమాకి మొదటివారం యిన్ని లక్షల కలెక్షన్ వచ్చిందని అంకెలతో భర్త చెబుతూంటే అబ్బురంగా చూసేది సత్యవతి.

కానీ పెళ్ళయిన ఏడేళ్ళలో యిద్దరు పిల్లలు పుట్టుకొచ్చాక సంసారభారం పెరిగింది. భర్త ఆదాయం మాత్రం పెరగలేదు. ఎదుగూ బొదుగూ లేని ఉద్యోగం... ఏడాదికో వంద రూపాయల పెరుగుదల ఏ మూలకి? ఎవడో నిర్మాత తీసిన సినిమాకి యింత కలెక్షన్ వచ్చిందని డబ్బా కొట్టడం తప్ప తన భర్తకి ఆదాయాన్ని పెంచటం చేతకాదని ఖచ్చితంగా తెలిసిపోయాక క్రమంగా సంసారం 'ఆకర్షణ' తగ్గిపోయి జీవితాలు రంగు వెలిసిన చిత్రాల్లా కన్పిస్తున్నయ్.

ఓ రోజు అడిగింది అనుమానంగానే.

"ఇంతమంది డిస్ట్రిబ్యూటర్స్ తెలుసు గదా... వాళ్ల దగ్గరే అప్పు తీసుకుని మీరే ఏదైనా సినిమా తీయకూడదూ"

భార్యవైపు చూసి తేలిగ్గా నవ్వాడు లక్ష్మీపతి.

"ఏంటీ... నిన్ను హీరోయిన్‌గా పెట్టేనా?"

"ఏం... నా అందానికేం తక్కువ... పెళ్లయి ఏడేళ్లయినా యిద్దరు పిల్లలు పుట్టుకొచ్చినా ఎక్కడి భాగాలక్కడ బిగుతుగానే ఉన్నయ్‌గా"

"ఛీ... సిగ్గు లేకపోతేసరి..." పెళ్లాం జోరుగా కన్నుకొడితే వినుక్కున్నాడు మీద పడితే అలసటగా ఉందన్నాడు. రెచ్చగొడితే తప్పని సరైనట్టుగా మొక్కుబడిగా ఆ మూడు నిముషాల కార్యక్రమాలన్నీ ముగించి పక్కకి తిరిగి పడుకుని గుర్రెట్టాడు.

ఆ పూటతో జీవితాల్లోనే కాదు... దాంపత్యంలోనూ 'సారం' నిస్సారంగా మారిపోయి సంత అసహనం పెరిగిందామెలో.

అలాంటి స్థితిలో కూడా ఆమెకి ఉన్న ఒకే ఒక్క కాలక్షేపం భర్త తెచ్చే ఫ్రీపాసులతో సినిమాలు చూడటం! ఇద్దరూ కలిసి చూడటానికి కుదరకపోతే పిల్లలు స్కూల్‌కెళ్లాక 'మార్నింగ్‌షో' లకెళ్లేది. అలాగే వెళ్లింది 'ఆస్థా' సినిమాకి కూడా!

రిలీజై నాలుగు వారాలైనా రష్ తగ్గలేదు. తన అభిమాన హీరోయిన్ రేఖ ఉంది కదా అని వెళ్లింది కానీ తీరా వెళ్లాక అక్కడి మగవాళ్ల చూపులన్నీ తనని సూదుల్లా తాకుతున్నాయని గమనించాక వెనక్కి తిరిగి వెళ్లిపోదామనుకుంది.

అడల్ట్స్ సినిమానేమో హాల్లో అంత మగవాళ్లే. అక్కడక్కడా నలుగురైదుగురు ఆడవాళ్లున్నా భర్తలతోటే వచ్చారు... తనలా ఒంటరిగా ఎవరూ లేరు.

చీరని భుజం చుట్టూ కప్పుకుని సీట్లో కూచున్న సత్యవతికి ఇంట్రవెల్ అయేసరికి స్పృహ తప్పిపోతానేమో అనేంత ఎగ్జయిట్‌మెంట్...

ఒంపురితో హాయిగా సంసారం చేసుకునే రేఖలాంటి ఇల్లాలు ఓ హోటల్ గదిలో నవీన్ నిశ్చల్‌లాంటి ధనవంతుడికి అంత తేలిగ్గా ఎలా లొంగిపోయింది? అదీ లైఫ్‌లో సెక్స్ కోసం కరువాచి పోయినట్టు హాట్‌హాట్ సీన్స్‌లో సెక్సువల్‌గా ఎంత వచ్చిగా ఎక్స్‌ప్రెషన్స్ యిచ్చింది? అంటే ఆమెలో అంతర్గతంగా తీరని వాంఛలే అలా ప్రకోపింప చేశాయా?

ఆలోచిస్తూన్న సత్యవతికి యింటర్వెల్‌లో లైట్లు వెలగగానే ఎదుటి వరుసలో కూచున్న రాజేంద్రని చూడగానే గుండె ఝల్లుమంది.

చూడగానే గుర్తు పట్టి నవ్వాడతను.

చుట్టూ చూస్తూ అనుమానంగా అడిగాడు "ఒక్కదానివే వచ్చావా?"

తడబడింది సత్యవతి. పెళ్లయిన ఆడది 'A' సర్టిఫికెట్ సినిమాకి ఒంటరిగా వచ్చానని చెప్పడానికి మొహమాటంగా అన్పించింది.

"అదీ... రేఖ బాగా చేసిందంటే..." నసిగింది.

"బాగా చేయటమా... వండ్రఫుల్‌గా నటించింది. నేనీ సినిమా చూడటం మూడో సారి తెలుసా?"

మసక చీకట్లో అతడి ముఖంలోకి చూసింది సత్యవతి.

ఇంట్రువెల్ అయేలోగా గబగబా తన గురించి చెప్పేశాడు.

కొత్తగా పెళ్లయిందట. ముప్ఫయ్యేళ్లదాకా పెళ్లి చేసుకోకపోవడానికి కారణం చెల్లెళ్ల పెళ్లిళ్లు కాకపోవడమేనట. ఇక్కడే ఫిలిం ఫీల్డ్‌లో అసిస్టెంట్ కెమెరామెన్‌గా పని చేస్తున్నాడట. ఓ ఫ్రెండ్ రూంలో దిగాడట. ఏదైనా మంచి పోర్షన్ దొరికితే తీసుకుని భార్యని కాపురానికి తీసుకు .రావాలట.

తమ యింటి పక్క పోర్షన్ ఖాళీ అవటం గుర్తొచ్చి చెప్పింది సత్యవతి.

"అయితే ఇంకేం... మనం బాగా దగ్గర కాబోతున్నామన్న మాట" అన్నాడు నవ్వుతూ.

క్రీగంట చూసింది సత్యవతి. జీన్స్‌పాంట్ ఎల్లో కలర్ టీ షర్ట్‌లో రఫ్‌గా స్మార్ట్‌గా కన్పిస్తున్నాడు రాజేంద్ర. మనిషిలో ఏడేళ్లనాటి జ్ఞాపకాలు ఉన్నట్టుగా కన్పించడం లేదు. మనిషి బాగా మారాడన్పిస్తోంది. మాటతీరు కూడా!

రాజేంద్ర అతడి సీట్‌లోకి వెళ్లిపోయినా ఆ తర్వాత సినిమాని ఏకాగ్రతతో చూడలేకపోయింది సత్యవతి.

ఆ సాయంత్రమే యింటి ఓనర్‌ని కలిసి అద్దె విషయం మాట్లాడుకుని మరో పదిరోజుల్లో ఫేమిలీని తీసుకొస్తానని చెప్పాడు రాజేంద్ర.

"పాలు పొంగించడంలాంటిది నాకు చేత కాదు... రేపు కాస్త సహాయం చేయకూడదూ"

అతడి నోట వెంట ఆ అభ్యర్థన రావటం కోసమే ఎదురు చూస్తున్న సత్యవతి మర్నాడు భర్తా పిల్లలూ వెళ్లిపోగానే రాజేంద్ర రాకకోసం ఎదురు చూస్తూ కూచుంది.

పదకొండింటికి రిక్షాలో రెండు సూట్కేసులతో వచ్చాడతను.



సిద్ధంగా ఉంచిన పాలని వత్తుల స్టౌని తీసుకుని అతడి వెనకే ఖాళీగా ఉన్న పోర్షన్‌లోకి నడిచింది.

పాలు కాగుతూంటే అడిగాడు రాజేంద్ర.

"ఈ పోర్షన్ చాలా బాగుంది. ముఖ్యంగా నువ్వు పక్క పోర్షన్‌లో ఉండటం" అతడే ఉద్దేశ్యంతో అన్నాడోగానీ సత్యవతికి మాత్రం ఒళ్లంతా అదోలాంటి మైకం పొగమంచులా ముట్టేసింది.

"ఏం చేస్తున్నానన్నావ్?"

"సినిమాల్లో... అసిస్టెంట్ కెమెరా మన్‌గా"

"అంటే జీతం ఎంతొస్తుంది?" ఆరాగా అడిగింది.

"జీతం అని లేదు... సినిమాకి యింతొస్తుం దని యిస్తారు. కొన్నాళ్లపోయి ఎవరైనా ప్రొడ్యూసర్ గుర్తిస్తే కెమెరామెన్‌గా ఎదుగు తాను. అప్పుడు వేలలో ఉంటుంది ఆదాయం."

బుగ్గన చెయ్యేసుకుని వింటూన్న సత్య వతిని చూసి నవ్వాడు రాజేంద్ర. అతడి చూపుల్లో ఎలాంటి తేడా కన్పించకపోయినా తన పక్క పోర్షన్‌లో చేరడాన్ని లక్కీగా భావిస్తు న్నాడంటే మనసు మూలల్లో ఎక్కడో తనంటే యింట్రస్ట్ ఉండి తీరాలి. అలా అనుకున్న క్షణం నించీ సత్యవతి ఊహలు పూలపల్లకీ నెక్కి ఊరేగడం మొదలు పెట్టేసేయ్.

అతడు మొహమాటంగా వద్దన్నా వినకుండా కాఫీ టిఫిన్లు అందించేది. ఆ మిషతో దగ్గరకొచ్చినా అతడిలో ఆశించినంత చలనం కన్పించకపోయే సరికి అశాభంగం పొందిన దానిలా బెంగపడేది.

రాజేంద్ర పక్క పోర్షన్‌లో దిగిన క్షణం నించీ భర్తతో అతడిని కంపేర్ చేసుకోవడం మొదలు పెట్టింది. తను అందంగా ఉంటుంది. ఇద్దరు పిల్లల తల్లి అయినా తన శరీరపు రిగువులు సడలిపోలేదు. తీరుగా ముస్తాబు చేసుకుంటే కాంపౌండ్‌లో మగాళ్ల చూపులు అయస్కాంతాల్లా తనని అంటుకుపోతాయని ఆమెకి తెలుసు.

సినిమాల్లో కెమెరామెన్‌గా పని చేస్తున్న వాడు... చాలా పరిచయాలు ఉండే ఉంటయ్. ఎలాగోలా తన భర్తకి ఇండస్ట్రీలో పెట్టీ పియన్ గానో లేదా మరోలానో ఉద్యోగం సంపాదించ గలిగితే... తప్పకుండా అప్పుడు ఆశించిన ఆదాయం రావచ్చు. అసలు తనే సినిమాల్లో నటిస్తే...

ఆ ఆలోచన వచ్చిన క్షణం నించి రకరకాల సినిమా పత్రికలు తెచ్చి తీరిగ్గా కొత్త కొత్త హీరోయిన్స్‌ని గమనించేది. ఎవరిని చూసినా తనకన్నా అందంగా మాత్రం కన్పించే వాళ్లు కాదు.

సినిమాల్లో చేరాలంటే ఎవరైనా 'గాడ్ ఫాదర్' కావాలని వింది. తనకి బాగా తెలిసిన రాజేంద్ర కెమెరామన్‌గా పని చేస్తున్నాడు. అతడిని ఒప్పించి మెప్పించగలిగితే తనకి సినిమా ఛాన్స్‌లు రావూ?

అద్దం ఎదురుగా నిలబడి తన శరీరం మీంచి ఒక్కో ఆచ్ఛాదననీ జార్చేస్తూ పర్యా లంగా చూసుకుంది. అచ్చం 'అసా' సినిమాలో రేఖ ప్రదర్శించిన ఎక్స్‌ప్రెషన్స్‌కి పదిరెట్లు



**శిల్పా... శిల్పా**

సాహసవీరుడు - సాగరకన్య చిత్రం ఫ్లాప్‌తో శిల్పాశెట్టి జోలికి ఎవరూ వెళ్ళలేదు. తర్వాత ఇ.వి.వి. 'వీడెవడండీ బాబు' చిత్రానికి శిల్పను హీరోయిన్‌గా ఎన్నుకున్న తర్వాత రామ్ గోపాల్‌వర్మ, చిరంజీవిల చిత్రంలో ఊర్మిళ తర్వాత సెకండ్ హీరోయిన్‌గా శిల్పకు అవకాశం లభించడం అదృష్టం. ఏది ఏమయినా ఇ.వి.వి. చిత్రంలో చేసిన హీరోయిన్ బిజీ అవుతుందనే సత్యం శిల్ప విషయంలో నిజమయిందని అనుకోవచ్చు.

- ఎమ్. నర్సింహారావు.

గొప్పగా తనూ నటించగలదనిపించింది అద్దం లో చూసుకుంటే. అలా ఒకటి కాదు... వారం రోజులపాటు ఆలోచనతో మరిగిపోయాక యిక ఉండబట్టలేక మనసులోని మాట రాజేంద్రకి చెప్పెయ్యడానికి నిర్ణయించుకుంది.

మరో పదిరోజుల్లో అతడు తన భార్యని కాపురానికి తీసుకొచ్చేస్తానని చెప్పాడు. ఎలా గైనా యీలోగానే అతడిని ఒప్పించాలి. కాని నోరు విప్పి నేను సినిమాల్లో నటిస్తానని చెప్పటం ఎలా?

ఎలా చెప్పాలో బాగా ఆలోచించాక అర్థమైంది సత్యవతికి. పరాయి మగాడి దగ్గరైతే ప్రమాదం వుంది. అదే రాజేంద్రయితే ఏం జరిగినా ఫర్వాలేదు...

ఓ రోజు ప్రొద్దున్నే చేసిన జీడిపప్పు ఉప్మా ప్లేట్‌ని గబగబా తీసుకుని అతడి పోర్షన్‌లోకెళ్ళి యిస్తూ అంది.

"ఇవాళ ఎక్కడికీ వెళ్లకు... ఆయన వెళ్లాక వస్తా... నీతో మాట్లాడాలి"

"ఏం మాట్లాడాలి..."

"సీక్రెట్..." కొంటెగా నవ్వింది సత్యవతి.

పదకొండు దాటాక తీరిగ్గా ముస్తాబై అతడి పోర్షన్‌లోకి అడుగు పెట్టింది. ఇల్లుగలవాళ్లు ఊరెళ్లటంతో కాంపౌండ్ నిశ్శబ్దంగా వుంది.

"ఏంటి మాట్లాడాలన్నావ్"

ఓరగా చూసి చీరకొంగుని వేళ్ళ మెలి తిప్పుతూ అంది.

"నేనో విషయం అడుగుతాను... నవ్వవుగా"

అక్కడ దిగిన కొద్ది రోజుల్లోనే ఆమె తన మీద ఎక్కువ ఆసక్తిని ప్రదర్శించడం అతడికి అర్థమవుతూనే వుంది.

వీధి తలుపు గడియపెట్టి వచ్చింది సత్యవతి. సరాసరి అతడి చేతిని పట్టుకుని బెడ్‌రూంలోకి తీసుకెళ్లి బెడ్ మీద తోస్తూ అంది.

"కదలకుండా ఆ బెడ్ మీదే కూచుని నేను అడిగే ప్రశ్నలకి జవాబులు చెప్పాలి. సరేనా"

సగం ఆశ్చర్యంగానూ సగం క్యూరియాసిటీతోనూ తలూపాడతను.

ట్యూబ్‌లైట్ ఆన్ చేసింది సత్యవతి. లైట్ వెల్తురులో బాగా అందంగా అలంకరించుకున్న ఆమె రూపం ఆకర్షణీయంగా మెరిసిపోతోంది. తెల్లటి ప్రింట్ ఉన్న పూలచీర... గులాబీరంగు బ్లౌజ్... జడలో మల్లెపూలూ... తనని చూసి రాజేంద్రకి తప్పకుండా మనసు చలిస్తుంది. తనకి అదే కావాలి మరి!

బద్దకంగా ఒళ్లు విరుచుకుంటూ అంది.

"నన్ను ఎనిమిదేళ్ల క్రితం చూశావు కదూ... అప్పటికీ యిప్పటికీ నాలో చెప్పు కోదగ్గ మార్పేమైనా ఉందా?"

"కొంచెం... లావెక్కావు" నవ్వాడు రాజేంద్ర.

మెల్లిగా చీరకొంగుని ఛాతీమీంచి జార్చేస్తూ అంది గడుసుగా.

"బాగా దగ్గరగా చూసి చెప్పు... నేనం దంగా ఉంటానా లేక మీ ఆవిడ అందంగా ఉంటుందా?"

ఉలికిన ఆమె వక్షోజాలవేపు చూస్తు న్నాడు రాజేంద్ర. ఏడేళ్ల కాపురం చేశాక కూడా సమున్నతంగా బిగిసడలకుండా నిటారుగా

ఉన్నాయవి బింకంగా.

గిర్రున చీరని ఉండలా లాగేసి బెడ్ పక్కగా విసిరేస్తూ అంది.

"నువ్వు కెమెరామెన్‌వి కదా... క్లోజప్‌లో బాగా దగ్గరగా చూసి చెప్పు చూద్దాం."

కేవలం లంగా జాకెట్‌తో మిగిలిన ఆమె వేపు కన్నార్పకుండా చూస్తున్నాడు.

"ఛాలెంజింగ్‌గా చెప్పగలను. మీ ఆవిడే కాదు... చాలామంది ఫీల్డ్‌లో ఉన్న హీరోయిన్స్ కంటే నేనే అందంగా ఉంటాను. అవునా"

"అవును కానీ..."

"నా దగ్గర బిడియం దేనికి... నేనేమైనా నీకు కొత్తా చెప్పు..."

ఆమెకేసి తదేకంగా చూస్తూ బెడ్‌మీంచి దిగాడు రాజేంద్ర.

సత్యవతి గుండె ఝల్లుమంది. తను ఊహించిన మార్పు చోటు చేసుకుంటోంది అతడి చూపుల్లో.

బాగా దగ్గరగా వచ్చి గుండ్రంగా చుట్టూ తిరిగి ఆగాడు.

"చెప్పకో" బుగ్గలో నాలికని వృత్తంలా తిప్పుతూ అంది కవ్వింపుగా... తన చర్యలకి అతడు రెచ్చిపోవటం, తనని బెడ్ మీదికి లాగేయటం ఖాయం. ఆ తర్వాత మెల్లిగా ఒప్పించాలి. ఒకసారి సుఖం మరిగాక తన మాట కాదనలేడు. ఒకే ఒక్క ఛాన్స్... దారిద్రానికి యువతలవేపు నించి భోగభాగ్యాల అవతలివేపుకి తన అందచందాలతో పూల వంతెన వేస్తుంది. ఇక వెనక్కి తిరిగి చూడాల్సిన అవసరం ఉండదు.

"ఏం... ఇంకా క్లోజప్‌లో చూసిగానీ చెప్పలేవా!"

"వద్దు..." కంగారుగా వారించబోయాడతను. అదేమీ పట్టించుకోనట్టు గబగబా జాకెట్ హుక్స్ విప్పేసింది. బ్రా హుక్‌ని లాఘవంగా [illegible]ప్పేసింది. క్షణంలో ద్రాక్షగుత్తుల్లా ఆమె [illegible]జాలు అతడి కళ్లముందు అందంగా, బయ[illegible] ఊగినయ్.

కొంచెం వంగటంతో స్తనాగ్రాలు అతడి ఛాతీని స్పృశించినయ్ మెత్తగా.

కళ్లు పెద్దవి చేసి చూస్తున్నాడు రాజేంద్ర. అప్రయత్నంగానే అతడి పాదాలు ముందుకి కదిలినయ్.

వయ్యారంగా రెండు చేతులూ పైకెత్తి "నన్ను కొల్లగొట్టుకో" అనేంత శృంగార భంగిమలో స్టాట్యూ ఆఫ్ వీనస్‌లా నిలబడిన ఆమె భుజం మీద చేయి వేశాడు. తన భుజాన్ని తాకిన చేతినలాగే ఒడుపుగా నడుం మీదకి జార్చిందామె.

"ఇప్పుడు చెప్పగలవా లేక ఇంకా క్లోజప్‌లో చూడాలా..." చిలిపిగా కన్ను గీటింది మళ్లీ. ఆమె అందాలు అతడి కళ్లలో ఎర్రటి మోహపు జ్వాలల్లా మెరుస్తున్నయ్. ఆపుకోలేని కోరిక కాగడాలా భగ్గుమంటూంటే చేతివేళ్లని లంగా బొందుమీదకి కదిలించాడు.

"అచ్చా... పూర్తి క్లోజప్‌లో చూస్తేగానీ కెమెరామన్‌గారు జడ్జిమెంట్ చెప్పలేరన్న మాట... ఆల్‌రైట్..." గిర్రున తిరిగిందామె. తిరుగుతూనే ఒడుపుగా లంగా బొందుని జార్చేయబోయింది.

సరిగ్గా అప్పుడు...

గభాల్న లైట్ ఆఫ్ చేశాడతను. ఆ చర్యని మరోలా అర్థం చేసుకున్న సత్యవతి గోముగా అంది.

"ఏం రాజా... చీకట్లో ఏం చూస్తావ్.. వెలుతురుండనీ..."

తనని తాను కంట్రోల్ చేసుకుంటూ అన్నాడు రాజేంద్ర- స్ప్లిట్ సెకండ్‌లో తనని తాను మరచిపోయి ఆవేశంతో ఎగ్జయిట్ అయిపోవడాన్ని నిందించుకుంటూ...

"నువ్వేం చేస్తున్నావో తెలుసా..."

## కేవలం లంగా జాకెట్‌తో మిగిలిన ఆమెను చూస్తున్నాడు.

"తెలుసు... సినిమాల్లో మీరు తీసేది యిలాంటి సీన్లేగా."

"అది సినిమా హీరోయిన్లు డబ్బు కోసం చేసేవని... మేమూ ప్రొఫెషనల్‌గా డబ్బు కోసమే... కానీ నువ్వు..."

"ఏం నాకు డబ్బు చేదా..."

"అంటే..."

"చెప్పు... నేను సినిమా హీరోయిన్‌గా పనికిరానా..."

"నువ్వా... నువ్వా సినిమా హీరోయిన్‌గానా..." నవ్వాడతను బిగ్గరగా.

సత్యవతికి రోషంతో కన్నీళ్లు చికినయ్. ముఖం జేవురించింది.

"ఏం... ఏం... నాకేం తక్కువ... అందం లేదా యవ్వనం లేదా శరీరపు బిగువులు లేవా... ఏం తక్కువ నాలో..."

జాలిగా చూస్తూ అన్నాడతను. "తక్కువేం లేవు. అన్నీ ఎక్కువే. అందుకే పనికి రావంటున్నాను."

"సరిగా నా వేపు చూసి చెప్పు... ఏ హీరోయిన్‌కి నా అంత అంగసౌష్టవం ఉంది... ఎవరికి నా అంత ఫిజికల్ బ్యూటీ వుంది?"

మంచం మీద పడ్డ చీరని ఉండలా ఆమె మీదకి విసిరేస్తూ సిగరెట్ తీసి ముట్టించి గాఢంగా దమ్ము తీస్తూ అన్నాడతను.

"నా ప్లేస్‌లో మరే సినిమా ఫీల్డ్‌లో మగాడున్నా యివాళ నిన్ను అవసరానికి వాడుకుని వదిలేసేవాడు... సినిమాల్లో చేర్పిస్తాననే ఆశలు రేపి..."

"అంటే..." దిగ్గున లేచింది సత్యవతి. "ఒకనాటి ప్రేయసికి ఆ మాత్రం హెల్ప్ చేయలేవా?"

"ప్చ్... కాబట్టే వద్దంటున్నాను. బుద్ధిగా కాపురం చేసుకో. సినిమా వ్యామోహం వద్దు... సినిమాల్లో చేరితే నీలాంటి ఆడవాళ్లు... ఊహూ... వద్దులే..."

"నేను నిన్ను నీతులు చెప్పమనడం లేదు. నాకు ఫేవర్ చేస్తావా లేదా?"

"సారీ... అదే ప్రశ్న అయితే ప్రొఫెషనల్‌గా నా జవాబు విను.. నువ్వు పనికిరావు"

చివ్వున కన్నీళ్లామె బుగ్గల మీదుగా జారి[illegible]య్.

"[illegible] బ్రెస్ట్ చూశావా... క్లోజప్‌లో చూపిస్తే వాంప్‌లా కన్పిస్తావ్.. యీ పిరుదులు చూశావా... షేడింగ్ చేసినా చీర అడుగు నించి లావుగా అసహ్యంగా కన్పిస్తయ్... నీ పొత్తి కడుపు చూశావా... బొడ్డు కింద చీర కడితే కడుపుతో ఉన్నదానిలా ఉంటావ్... కంటికి కన్పించే అందాలు వేరు... పదిరెట్లు కెమెరాలో మాగ్నిఫై అయ్యే అందాలు వేరు..."

బెడ్‌మీద కుప్పలా జారిపోయి వెక్కి వెక్కి ఏడుస్తోంది సత్యవతి. అందమైన ఊహల స్వప్నం భగ్నమైన ఆశాభంగం ఆమెలో.

"నిన్ను సొంతం చేసుకుని కోరికలు తీర్చుకోవడానికి అబద్ధం చెప్పి నీలో ఆశలు రేపి నా అవసరాన్ని గడుపుకోవచ్చు. కానీ పెళ్లి చేసుకున్నా లేకపోయినా ఒకప్పుడు నిన్ను సిన్సియర్‌గా ప్రేమించాను. అదే సిన్సియారిటీతో చెప్తున్నాను. బట్టలు కట్టుకో... వెళ్లిపో... మళ్లీ నా గదిలోకి ఒంటరిగా రాకు... నా గదిలోకే కాదు... నీ భర్త గదిలోకి తప్ప ప్రపంచంలో ఏ మగాడి గదిలోకీ పోమాకు... ఒం...టు...రి...గా..."

ఎదురుగా నిలువుటద్దంలో తన అందం అందంగా వెక్కిరిస్తున్నట్టు చిత్తరవోయి చూస్తోంది సత్యవతి.

తను 'ఆస్థా'లో రేఖలా మారాలనుకున్నా... ఓంపురిలా అతడు మాత్రం తనకి ఎప్పటికీ అందనంత ఎత్తులో...!